క్లుప్తంగా

నేడు మద్దెలమ్మ జాతర ఉత్సవాలు

ధన్వాడ: మండల కేంద్రంలోని మద్దెలమ్మ ఆలయ జాతర ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు పద్మశాలీ సంఘం అధ్యక్షుడు బాల్‌రాజు తెలిపారు. మంగళవారం ఉదయం అమ్మవారికి పూజ కార్యక్రమం నిర్వహించి సాయంత్ర బోనాలతో భక్తులు నైవేద్యాలను సమర్పిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాల్సిందిగా ఆయన కోరారు.

పీఆర్టీయూ నాయకుడి సంస్మరణ సభ

నారాయణపేట రూరల్: పీఆర్టీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడిగా పనిచేసి అకాల మరణం చెందిన ఊట్కూర్ వాసి ఎం.లక్ష్మారెడ్డి సంస్మరణ సభను మంగళవారం మధ్యాహ్నం 2గంటలకు పట్టణంలోని అంజనాగార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నర్సింహారెడ్డి, యాదగిర్ జనార్ధన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పి. శ్రీపాల్‌రెడ్డి, బీరెల్లి కమలాకర్‌రావు హాజరవుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని మండల బాధ్యులు, టీచర్లు హాజరుకావాలని కోరారు.

అంగన్‌వాడీలో చిన్నారి పుట్టినరోజు వేడుకలు



కోస్గి: పట్టణంలోని తెలుగు వీధిలోని 1వ నంబర్ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం ఓ చిన్నారి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరోజ ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారి విజితతో కేక్ కట్ చేయించారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లు అరుణ, హేమలత, చంద్రకళతోపాటు మిగిలిన చిన్నారులు చిన్నారికి శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా గురుపూజోత్సవం



ఊట్కూరు: మండలంలోని సరస్వతీ శిశుమందిర్‌లో సోమవారం గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు.. వేద వ్యాసమహర్షికి ప్రత్యేక పూజలు చేశారు. హెచ్‌ఎం పొన్నం జయప్రకాష్ గురువు యొక్క విశిష్టతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిశోర్, లక్ష్మి, రాధ పాల్గొన్నారు.

బురదమయంగా రోడ్డు..



మాగనూర్: మండల పరిధిలోని పెగడబండ గ్రామ ప్రధాన రోడ్డు అస్తవ్యస్తంగా మారిందని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేక వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా అత్యవసర సమయంలో ఈ దారిలో వెళ్తున్న వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడుతున్నారని, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు.

మౌలిక వసతులు కల్పించాలి..



దామరగిద్ద: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మోహన్ డిమాండ్ చేశాడు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల వసతులపై చేపట్టిన సర్వేలో భాగంగా సోమవారం మండలంలోని క్యాతన్‌పల్లి ఉన్నత పాఠశాలలో సర్వే చేపట్టారు. పాఠశాలలో సోషల్, హింది, పాఠ్యపుస్తకాలు అందలేదని ఆట స్థలంలో పిచ్చి మొక్కలు వర్షం నీటితో నిండి ఉందన్నారు. పాఠశాలలో 232మంది విద్యార్థులున్నారని, మధ్యాహ్న భోజనం నాణ్యతగా లేదన్నారు. మరుగుదొడ్లు మూత్రశాలలు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురువుతున్నారని ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో నాయకులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అటవీ విస్తరణ దిశగా..

వన మహోత్సవం నిధిసేకరణకు కసరత్తు

- ఉద్యోగులు, ప్రజాప్రతినిధుల నుంచి విరాళాలు
- ఏడాదికోసారి నేరుగా వేతనాల నుంచి సేకరణ
- అటవీ విస్తీర్ణం పెంచేందుకు ప్రత్యేక ప్రణాళిక



మాగనూర్ మండలంలోని నర్సరీలను పరిశీలిస్తున్న డీఆర్‌డీఏ అధికారి రాజేశ్వరి (ఫైల్)

మక్తల్: రాష్ట్ర ప్రభుత్వం పల్లె, పట్టణం తేడా లేకుండా పచ్చదనం పెంచి, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు వనమహోత్సవం చేపట్టింది. అందులో భాగంగా లక్షల్లో మొక్కలు నాటుతుంది. ప్రతి గ్రామ పంచాయతీ నుంచి పల్లె ప్రకృతివనం, మండలంతో పాటు పట్టణాల్లో బృహత్ ప్రకృతివనాలను ఏర్పాటు చేశారు. ప్రతి పంచాయతీలో నర్సరీలను ఏర్పాటుచేసి అన్నిరకాల మొక్కలను పెంచుతున్నారు. ప్రభుత్వ స్థలాలు, రోడ్లకు ఇరువైపులా ఇంటింటా మొక్కలు నాటి సంరక్షించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేస్తోంది. ఈ బృహత్తర కార్యక్రమానికి నిధి సేకరణ సంబంధించి ప్రభుత్వం ఇటీవలే కసరత్తు చేపట్టింది.

నిధిసేకరణ ఇలా..

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆయా కేంద్రాల్లో పచ్చదనం పెంపునకు వీలుగా హరితనిధి ఎవరెవరు ఎంత విరాళం ఇవ్వాలో నిర్దేశిస్తూ ఫిబ్రవరిలో రాష్ట్ర ఆర్థికశాఖ ఉత్తర్వులు జారీచేసింది. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, కాంట్రాక్టర్లు, రిజిస్ట్రేషన్ కార్యాలయాలు, దుఖాణ, వాణిజ్యసంస్థ లైసెన్స్‌దారులు, అఖిల భారత సర్వీసులు, బార్లు, అలాగే విద్యార్థుల నుంచే హరితనిధి సేకరణ కార్యక్రమం నిర్వహించాలని ఉత్తర్వులో పేర్కొన్నారు. దుఖాణదారులు ప్రతి ఏటా లైసెన్స్ రెన్యూవల్ చేసే సమయంలో నిధిని సేకరించాలని నిర్ణయించారు. ఉద్యోగులు ఏటా మేలో తీసుకునే ఏప్రిల్ వేతనం నుంచి విరాళాలు సేకరించాలని ఉత్వర్వులో పొందుపర్చింది.

హరిత నిధి సేకరణ ఇలా రూపాయలలో..

1. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు రూ. 6000
2 అఖిల భారత సర్వీసులు అధికారులు రూ. 1200
3. గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, ఉపాధ్యాలు, కార్పొరేషన్లు, ప్రభుత్వ ఆధీనంలో ఉన్న అధికారుల రూ. 300
4. జెడ్పీచైర్మన్లు రూ.1200
5.ఎంపీపీలు, జెడ్పీటీసులు, మున్సిపల్ చైర్మన్లు రూ. 600
6. వ్యాపార లైసెన్స్ రెన్యూవల్ సమయంలో రూ. 1000
7. బార్లు.. వైన్స్ రెన్యూవల్ సమయంలో రూ.1000
8. ప్రభుత్వం అందించే నియోజకవర్గం అభివృద్ధి నిధి 10శాతం
9. ఇంజనీరింగ్ శాఖలు, కార్పొరేషన్ కాంట్రాక్టర్లు- 0.01శాతం
10. ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు రూ. 120
11.రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ప్రతి రిజిస్ట్రేషన్‌కు రూ. 50
12. ఒకటి నుంచి పదోతరగతి వరకు విద్యార్థుల నుంచి రూ. 10
13. ఇంటర్ విద్యార్థులు నుంచి రూ.15
14. డిగ్రీ విద్యార్థులు నుంచి రూ. 25
15. వృత్తి విద్యాకోర్సులు చదివే విద్యార్థుల నుంచి రూ.100



మొక్కలను ట్రాక్టర్‌పై తరలిస్తున్న దృశ్యం

నిధిసేకరణ చేస్తున్నాం..

హరిత నిధి విరాళాల సేకరణ ప్రక్రియ కొనసాగుతుంది. అధికారుల నుంచి ప్రతి సంవత్సరం ఈ ప్రక్రియ కొనసాతుంది. 2024–25 ఆర్థిక సంవత్సరానికి అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటాం. అటవీశాఖ అధికారులు సమన్వయంతో పెద్దఎత్తున ఆడవులను పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. మొక్కలు నాటేందుకు ఈ నిధులు వాడుకోవడం జరుగుతుందని తెలిపారు.

– వంశీకృష్ణ, ఎఫ్ఆర్ఓ, నారాయణపేట

ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించింది..



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పచ్చదనం–పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా జీపీలు, మున్సిపాలీలో నర్సరీలు ఏర్పాటుచేసి మొక్కలు పెంచి నాటించే కార్యక్రమం చేపడుతోంది. హరితనిధి ద్వారా విరాళాలు సేకరించి ఆడవులు పెంచడం శుభపరిణామం.

– వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే మక్తల్

ప్రతి గ్రామానికి నర్సరీలను మంజూరు చేశాం..



గ్రామాల్లో ప్రతి ఒక్కరూ మొక్కులు నాటె కార్యక్రమం చేపడితేనే పచ్చదనం ఉంటుంది. ప్రతి గ్రామానికి నర్సరీలను ఏర్పాటుచేసుకోని దాదాపు 10లక్షల వరకు ఖర్చు చేస్తున్నాం. వనసేవకులను ఏర్పాటుచేసి ప్రతి ఇంటి ముందు మొక్కలు నాటాలని కోరాం. గ్రామాల్లో అధికారులు చర్యలు తీసుకోవాలి.

– వనజమ్మ, మాజీ జెడ్పీవైస్‌చైర్‌పర్సన్, నారాయణపేట

ఆకట్టుకున్న కళానైపుణ్య ప్రదర్శన



తయారు చేసిన కళానైపుణ్యాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

కోస్గి: పట్టణంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన విద్యార్థుల కళానైపుణ్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ నిర్వహిస్తున్న శిక్షా సప్తాహ ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చిరిగిన కాగితాలు, కర్రలు, బట్టలు, వ్యర్థపదార్థాలతో ఆకర్షణీయమైన బొమ్మలు, ఆట వస్తువులు, ఇతర సామాగ్రి తయారు చేసి ఆకుట్టుకున్నారు. ఈ మేరకు.. విద్యార్థులు వివిధ రకాల వస్తువులు తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎం వెంకటేశ్వరి, క్రాఫ్ట్ టీచర్ విజయలక్ష్మీ, డ్రాయింగ్ ఉపాధ్యాయులు రాఘవేందర్, భాషోపాధ్యాయురాలు గీతాలక్ష్మీతోపాటు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బస్సు వేళలు మార్చాలని వినతి



డీఎం లక్ష్మీసుధాకు వినతిపత్రం అందిస్తున్న తపస్ నాయకులు

నారాయణపేట రూరల్: పాఠశాలల వేళలు మారుస్తూ విద్యాశాఖ ఇచ్చిన సమయపాలనకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులను నడిపించాలని కోరుతూ తపస్ ఉపాధ్యాయ సంఘం విజ్ఞప్తి చేసింది. సోమవారం ఆర్టీసీ డీఎం లక్ష్మీసుధను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా అన్నిపాఠశాలలు 9గంటలకే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఆయా రూట్లలో నడుస్తున్న బస్సులను ముందస్తుగా గమ్యస్థానాలకు చేరుకునే విధంగా చూడాలన్నారు. ఇటు టీచర్లకు, అటు విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండేలా చూడాలన్నారు. కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షుడు శేర్‌కృష్ణారెడ్డి, సెక్రటరీ నర్సింహ, పట్టణ అధ్యక్షుడు శ్యామ్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



విరాళం అందిస్తున్న రవీందర్‌రెడ్డి

నర్వ: మండల కేంద్రంలోని వాల్మీకి ఆలయ నిర్మాణానికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి విరాళం అందించారు. సోమవారం ఆలయం ఆవరణలో ఇందుకు సంబంధించి ఆయన సోదరుడు రవీందర్‌రెడ్డి రూ. 40వేల నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ మేరకు.. కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఆలయంలో నిర్మిస్తున్న హాలు నిర్మాణానికి ఇప్పటి వరకు కాంగ్రెస్ నాయకులు శివంత్‌రెడ్డి రూ. 30వేలు, ప్రతిభ పాఠశాల కరస్పాండెంట్ హన్మంత్ రెడ్డి రూ. 25వేలు అందించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఆలయహాల్ నిర్మాణానికి దాతలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఎంపీటీసీ అయ్యన్న, చిన్న వెంకటన్న, డ్రైవర్ కొండన్న, సుధీర్, కాంతు, కృష్ణయ్య, నవీన్‌కుమార్, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముళ్లపొదల తొలగింపు



పాఠశాల పరిసరాలలో ముళ్లపొదలను తొలగిస్తున్న సిబ్బంది

ఊట్కూరు: మండలంలోని సీపీఎస్ ఉర్దూ మీడియం పాఠశాల పరిసరాలలో ప్రత్యేకాధికారి ధనుంజయ్యగౌడ్ ఆధ్వర్యంలో ముళ్లపొదలను తొలగించారు. పాఠశాల చుట్టు ముళ్లపొదలు పెరిగాయని, వీధిగుంతలో మురుగు చేరి దుర్వాసన వస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకాధికారికి ఫిర్యాదు చేశారు. ఈ విషయమై పంచాయతీ సిబ్బంది పాఠశాల పరిసరాలలో ముళ్ల పొదలను తొలగించారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో దోమలు, ఈగలతో విషపు జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని, ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వేడిచేసి చల్లార్చిన నీటిని తాగాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీనివాస్‌రావు, మాజీ ఉప సర్పంచ్ బర్ల రఫీ, డా రహీంపాష, మైమూద్ తదితరులు పాల్గొన్నారు.

స్టాఫ్ నర్స్‌లను విధుల్లోకి తీసుకోవాలి



నారాయణపేటలో కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు విన్నవిస్తున్న నర్స్‌లు

నారాయణపేట: జిల్లా వైద్య ఆరోగ్య శాఖలోని వివిధ ప్రభుత్వ ఆస్పత్రులలో సేవలు అందించిన నర్సులను ఎన్‌హెచ్‌ఎం నోటిఫికేషన్లలో వీరికి తగిన ప్రాధాన్యత ఇస్తూ మళ్లీ వీరినే స్టాఫ్ నర్సులుగా సెలెక్ట్ చేసి విధుల్లోకి తీసుకోవాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఇందుకు కలెక్టర్ స్పందిస్తూ ఈ అంశాన్ని డీఎంఅండ్‌హెచ్ఓ దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. కరోనా సమయంలో ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేసిన నర్సులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పి హెల్త్ కమిషనర్ ఆదేశాలు, జీఓ జారీచేయడం జరిగిందన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఐఎఫ్‌టీయూ నాయకులు నర్సింహా, నర్సులు ఉన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడాలని వినతి..

కోస్గి: గుండుమాల్ మండల పరిధిలో కొందరు నాయకులు ప్రభుత్వ భూములను ఆక్రమించి వెంచర్లు చేసి అన్యాక్రాంతం చేస్తున్నారని, ప్రభుత్వ భూములను కాపాడాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు సోమవారం గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. గుండుమాల్ మండల కేంద్రంలో సర్వే నంబర్లు 2, 121, 79లో అక్రమ నిర్మాణాలు, వెంచర్లు చేసి విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంలో సమగ్రవిచారణ జరిపిసర్వే నిర్వహించి ప్రభుత్వ భూములకు హద్దులు గుర్తించి కాపాడాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో కృష్ణయ్య, వెంకటయ్య, రవీందర్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు రాములు, ఆనంద్, శ్రీను, నితిన్ ఉన్నారు.

టీఎల్‌ఎం ద్వారా పాఠాలు బోధన



మక్తల్‌లో టీఎల్‌ఎం మేళా కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

నారాయణపేట రూరల్: మండలంలోని కోటకొండ జెడ్పీ స్కూల్‌లో సోమవారం టీఎల్‌ఎం మేళా నిర్వహించారు. జాతీయ విద్యావిధానం ప్రవేశపెట్టి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా నేపథ్యం శిక్షసప్తహ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి పలు సబ్జెక్టులకు సంబంధించి పాఠ్యాంశాల్లోని విషయాలతో టీచింగ్ లర్నింగ్ మెటీరియల్ సిద్ధం చేశారు. పాఠశాల ఆవరణలో వాటిని ప్రదర్శించి విద్యార్థులకు బోధించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎం డాక్టర్ టప్ప సునీత, టీచర్లు నర్సింగ్, భాస్కర్, శివరాజ్, స్నేహలత, చిన్నయ్య, లక్ష్మారెడ్డి, పీఈటీ రమణ పాల్గొన్నారు.

మక్తల్: మండలంలోని కాట్రెవ్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో సోమవారం ప్రభుత్వ విద్యాశాఖ ఆదేశాల మేరకు శిక్షసప్తహ కార్యక్రమంలో భాగంగా టీఎల్‌ఎం మేళా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈమేరకు.. పాఠశాల హెచ్‌ఎం నర్సిరెడ్డి మాట్లాడుతూ.. టీఎల్‌ఎం ద్వారా విద్యార్థులకు విషయాలను అర్థమయ్యే విధంగా బోధించడానికి ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు ప్రతిరోజు వీటిపై అధ్యాయనం చేయాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు శివకుమార్, రాజేష్, పూజిత, మల్లిక పాల్గొన్నారు.



పేటలో టీఎల్‌ఎంను పరిశీలిస్తున్న జీహెచ్‌ఎం డాక్టర్ టప్ప సునీత

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



మాట్లాడుతన్న సత్యయాదవ్

ధన్వాడ: ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్యయాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ మేరకు.. ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ.. వచ్చేస్థానిక ఎన్నికల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ గెలుపొందే విధంగా ప్రతి కార్యకర్త కృషిచేయాలన్నారు. ఇప్పటి నుంచే గ్రామాల్లో పర్యటిస్తు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలను ప్రజలకు వివరించాన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తామని చెప్పి, ఇప్పుడు రైతులకు కోర్రిలు పెడుతుందని ఒకేసారి మాఫీ చేస్తామని చెప్పి ఇప్పుడు విడతల వారిగా మాఫీ చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాకం సురేందర్, జిల్లా నాయకులు ఉదయభాను, రాంచంద్రయ్య, మల్లయ్య, శ్రీనివాస్‌గౌడ్, శివరాజ్, రాఘవేందర్, భాస్కర్, చరణ్‌దాస్, రవి, రాఘవేందర్‌గౌడ్, రంఘయ్య, నర్సింహులు పాల్గొన్నారు.

కేజీబీవీలో సీట్లు పెంచాలి



నారాయణపేట రూరల్: జిల్లా వ్యాప్తంగా నడుస్తున్న కస్తుర్బా గాంధీ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థుల సౌకర్యార్థం మరి కొన్ని సీట్లను పెంచాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాయికుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేసి కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు వినతిపత్రం అందించారు. కేజీబీవీలో ఒక్క తరగతికి కేవలం 40మందికి మాత్రమే చోటు కల్పిస్తుండటంతో చాలా మందికి అవకాశం దొరకడం లేదని, నిబంధనలు సడలించి 80వరకు అవకాశం ఇచ్చి రెండు సెక్షన్లు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో వెంకటేష్, మహిపాల్, తారా, పార్వతి, రమేష్, దానవంత్ పాల్గొన్నారు.

రైతు బీమాకు దరఖాస్తుల ఆహ్వానం



కోస్గిలో దరఖాస్తులు తీసుకుంటున్న ఏఈఓ తిరుపతి

కోస్గి: మండలంలో 18నుంచి 59ఏళ్ల లోపు రైతులు ఆగస్టు 4వ తేదీలోగా రైతుబీమా దరఖాస్తు చేసుకోవాలని ఏఈఓ తిరుపతి కోరారు. రైతుబీమా దరఖాస్తు ఫారంతో పాటు పట్టాదారు పాసుబుక్కు జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, నామినీ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను వ్యవసాయ కార్యాలయంలో అధికారులకు అందజేయాలని కోరారు. రైతుబీమాలో తప్పుల సవరణ ఈనెల 30వరకు అవకాశం ఉందని, ఇది వరకు దరఖాస్తు చేసుకున్న రైతులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఈ మేరకు సోమవారం మండల పరిధిలోని ముశ్రీఫా క్లస్టర్ రైతువేదికలో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటుచేసి క్లస్టర్ పరిధిలో అర్హులైన రైతులనుంచి దరఖాస్తులు తీసుకున్నారు. ఇదేక్రమంలో పోలేపల్లి క్లస్టర్‌లో ఏఈఓ వినోద్ రైతుల నుంచి రైతుబీమా దరఖాస్తులు తీసుకున్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

దామరగిద్ద: రైతు బీమాకోసం రైతులు దరఖాస్తులు చేసుకోవాలని ఏఈఓ అధికారి ప్రదీప్‌కుమార్ తెలిపారు. గత జూన్ 28 వరకు కొత్తగా పట్టాదారు పాస్‌పుస్తకాలు పొంది ఇప్పటివరకు రైతుబీమాకు దరఖాస్తు చేయని రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. పట్టాదారు పాస్‌బుక్, రైతు ఆధార్‌కార్డు, నామినీ ఆధార్‌కార్డుతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మార్పుల చేర్పులకోసం సరైనా ధృవపత్రాలతో ఈ నెల 30లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి



పేటలో డీటీ నారాయణకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

నారాయణపేట రూరల్: ఎన్నికల హామీలో భాగంగా కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరైజేషన్‌లోని అంశాలను అమలు చేసి సీఎం రేవంత్ తన మాట నిలబెట్టుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు సాయిబన్న డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి డీటీ నారాయణకు వినతిపత్రం అందించారు. ఈ మేరకు.. మాట్లాడుతూ.. కులగణన, రిజర్వేషన్లు 23నుంచి 42శాతానికి పెంపు, రెండో విడత గొర్రెల పంపిణీ, బీసీ మంత్రిత్వశాఖ తదితర హామీలను నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో సత్యనారాయణ, వినోద్, కృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మరికల్: సీఎం రేవంత్ కామరెడ్డి ఎన్నికల సభలో ఇచ్చినహామీ మేరకు బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని జిల్లా ఓబీసీ మోర్చా ఇన్‌చార్జి లక్ష్మణ్, రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ అన్నారు. మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ మేరకు.. వారు మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడిచిన బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వానికి ఉలుకు, పలుకు లేదన్నారు. కులగణన చేసి బీసీకమిషన్ ఆధారంగా రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. బీసీ సబ్ ప్లాన్‌కు నిధులు మంజూరు చేసేందుకు తీర్మానం చేయాలన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ సునితకు అందజేశారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు శ్రీరాం, వేణు,రాజేష్, తిరుపతిరెడ్డి, కుర్మన్న, ప్రకాష్, నిఖిల్, రఘు, నరేష్‌గౌడ్, మల్లేష్, బసిరెడ్డి, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్: సీఎం రేవంత్ కామరెడ్డి ఎన్నికల సభలో ఇచ్చినహామీ మేరకు బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని జిల్లా ఓబీసీ మోర్చా ఇన్‌చార్జి లక్ష్మణ్ అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని నిరసన చేసి తహసీల్దార్ సతీష్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మల్లేష్, జయనంద్‌రెడ్డి, అశోక్‌గౌడ్, భరత్‌కుమార్, శంకరోళ్ల రవికుమార్, లింగప్ప, భీమ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడ: కామారెడ్డి ఎన్నికల సభలో సీఎం రేవంత్ బీసీ డిక్లరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు నాన్యం చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చెపట్టలేదని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు లంకాల శ్రీనివాసులుగౌడ్ అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ సింధూజకు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడారు.. వెంటనే బీసీలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మల్లయ్య, ఉదయభాను, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సురేందర్, నర్సింహులు, వెంకటయ్య పాల్గొన్నారు.



మరికల్‌లో తహసీల్దార్ వినతి పత్రాన్నిస్తున్న ఓబీసీ మోర్చా నాయకులు

దామరగిద్ద: కామారెడ్డి ఎన్నికల సమయంలో బీసీ డిక్లరేషన్‌లో సివిల్ కాంట్రాక్టర్‌లకు ఇచ్చిన హామిని సీఎం రేవంత్ తక్షణమే అమలు చేయాలని కోరుతూ సోమవారం ఓబీసీ యువమోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు సింగారం ఆంజనేయులు స్థానిక తహసీల్దార్ జయరాములుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు వెంకటప్ప, మాణిక్యప్ప, రాములు, పకీరప్ప, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.